# <u>పత్రికా ప్రకటన</u>

తేది.12.09.2017.

## కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో బ్యాగ్ దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్టు

**వారి వద్దనుండి రూ.5 లక్షల విలువ చేసే 40 గ్రాముల బంగారం, 3 లక్షల 45 వేల నగదు, 450 కెనడా డాలర్ నోట్లు స్వాధీనం**

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.11.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, గవర్నర్‌పేట, రాజ్‌టవర్స్ ఎదురుగా, మనిఎక్స్‌ప్రెస్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితులు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో మనోరమా హోటల్‌కు చెందిన క్యాషియర్ గారి బండికి తగిలించిన బ్యాగ్‌ను వెంబడించి దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆ ఇద్దరిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి సుమారు రూ.5 లక్షల విలువ చేసే 40 గ్రాముల బంగారం, 3 లక్షల 45 వేల నగదు, మరియు 450 కెనడా డాలర్ నోట్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో విజయవాడ, కొత్తపేట, వాగు సెంటర్‌కు చెందిన 1) ఇరగదిండ్ల కృష్ణ (24 సం॥) 2) మేకల కిషోర్ (27 సం॥), వీరిద్దరు స్నేహితులు. వీరు మట్టిపని, ఆటో నడుపుకుని జీవిస్తారు వీరికున్న చెడువ్యసనాలకు అలవాటుపడి తేలికగా డబ్బులు సంపాదించాలని ఏదైనా దొంగతనం చేసి దానిద్వారా వచ్చే డబ్బులతో వారి వ్యసనాలు తీర్చుకోవచ్చని నిర్ణయించుకుని అనుకున్నదే తడవుగా మేకల కిషోర్ గతంలో మనోరమా హోటల్‌లో 7 సంవత్సరాలు పని చేసి మానివేసినాడు. ఆ హోటల్ క్యాషియర్ బ్యాగ్‌లో నగదు తీసుకుని వెళ్ళతాడని తెలిసి దానిని దొంగిలించాలనే ఉద్దేశ్యంతో ది.02.09.2017వ తేదిన కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో మనోరమా హోటల్‌కు చెందిన క్యాషియర్ గారు బండికి తగిలించిన బ్యాగ్‌ను, వీరిద్దరు వెంబడించి ఆ బ్యాగ్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆ ఇద్దరిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి సుమారు రూ.5 లక్షల విలువ చేసే 40 గ్రాముల బంగారం, 3 లక్షల 45 వేల నగదు, మరియు 450 కెనడా డాలర్ నోట్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.11.09.2017న సి.సి.యస్. పోలీస్ వారికి అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, గవర్నర్‌పేట, రాజ్‌టవర్స్ ఎదురుగా, మనిఎక్స్‌ప్రెస్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న 1) ఇరగదిండ్ల కృష్ణ (24 సం॥) 2) మేకల కిషోర్ (27 సం॥) వారిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి సుమారు రూ.5 లక్షల విలువ చేసే 40 గ్రాముల బంగారం, 3 లక్షల 45 వేల నగదు, మరియు 450 కెనడా డాలర్ నోట్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --